# ఆర్థిక,సామాజిక,విద్యా రంగాల్లో సాధించే పురోగతే స్వాతంత్ర్యం



- శివాని విద్యా సంస్థ చైర్మన్ స్వామి
- దేశ విలువలను,సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పాలి
- డైరెక్టర్ చంద్రమోహన్
- శివాని విద్యా సంస్థలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- విద్యార్థులకు ఆదర్శంగా స్ఫూర్తినిచ్చిన చైర్మన్, డైరెక్టర్


























**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి(మహేందర్), ఆగస్టు 15:** నిజమైన స్వాతంత్ర్యం అంటే ఆర్థిక, సామాజిక, విద్యా రంగాల్లో సాధించే పురోగతి. మీరంతా రేపటి భారతదేశానికి ఆశాదీపాలు" అని శివాని విద్యా సంస్థ చైర్మన్ స్వామి ఉద్వేగంగా ప్రసంగించారు. శివాని విద్యా సంస్థలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశభక్తిని చాటిచెప్పేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సంస్థ చైర్మన్ స్వామి, డైరెక్టర్ చంద్రమోహన్ హాజరయ్యారు. **జాతీయ పతాకా విష్కరణ, స్ఫూర్తిదాయక ప్రసంగాలు:** వేడుకల్లో భాగంగా మొదటగా చైర్మన్ స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ....స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. "మనకు స్వాతంత్ర్యం సులభంగా రాలేదు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితం ఇది. యువతగా మీరు ఆ త్యాగాలను గుర్తుంచుకోవాలి. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని ఆయన పిలుపునించారు. అనంతరం డైరెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ...విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడం ఎంత ముఖ్యమో వివరించారు. "మన దేశం ఒకప్పుడు ప్రపంచానికి విద్యా కేంద్రం. నలందా, తక్షశిల వంటి విశ్వ విద్యాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు. ఈ వారసత్వాన్ని మీరు కొనసాగించాలి. మంచి పౌరులుగా ఎదగడమే కాకుండా, మన దేశ విలువలను, సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పాలి. సాంకేతికతతో పాటు సంస్కారాన్ని నేర్చుకోవడం చాలా ముఖ్యం. భారతదేశాన్ని ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దే బాధ్యత మీ భుజాల మీద ఉంది" అని ఆయన అన్నారు. **సాంస్కృతిక కార్యక్రమాలు, పురస్కారాలు:** వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు అలరించాయి. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విద్యార్థులలో దేశభక్తిని, స్ఫూర్తిని నింపడమే కాకుండా, వారి భవిష్యత్తుకు ఒక బలమైన పునాది వేశాయి. శివాని విద్యా సంస్థ దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంత ముఖ్యమో మరోసారి చాటిచెప్పింది.